పొగాకు రైతులు పంట నియంత్రణ పాటించాలి

జంగారెడ్డిగూడెం :పొగాకు రైతులు పంట నియంత్రణ విధిగా పాటించాలని అనుమతికి మించిన పంటపట్ల ఇబ్బందులు వస్తాయని ఎపిఎఫ్ఎస్ రీజినల్ మేనేజర్ ఆదిశేషయ్య సూచించారు. గురువారం పొగాకు బోర్డు జంగారెడ్డిగూడెం ఒకటో వేలం కేంద్రంలో వేలం నిర్వహణాధికారి బి.శ్రీహరి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రీజినల్ మేనేజర్ ఆదిశేషయ్య మాట్లాడుతూ ప్రస్తుతం పొగాకు అధిక ధరలను చూసి రైతులు ఎక్కువగా సాగు చెయ్యడం కుదరదన్నారు. ఈ ఏడాది కురిసిన అకాల వర్షాలు, వడగళ్ల వానకు పొగాకు రైతులు పంట నష్టపోయారని, పొగాకు బోర్డు 35 క్వింటాళ్ల కన్నా అధికంగా పండించిన పొగాకును అపరాధ రుసుము లేకుండా ఆ పంటను కొనుగోలు చేస్తున్నారని తెలిపారు. ఆక్షన్ సూపరింటెండెంట్ శ్రీహరి మాట్లాడుతూ బ్యారన్ల అధిక రేటుకు కౌలుకు తీసుకుని రైతులు నష్టపోవద్దని సూచించారు. వచ్చే ఏడాది ఇలాంటి మార్కెట్ ఉంటుందని చెప్పలేమన్నారు. రాబోయే సీజన్ ఒక్కొక్క బ్యారన్‌కి 35 క్వింటాళ్లు బోర్డు అనుమతించగా అంతకు మించి పొగాకు పండించి అనధికార బ్యారన్లు నిర్మించిన రైతులపై చర్యలు తీసుకుంటారని పొగాకు బోర్డు సీనియర్ గ్రేడింగ్ ఆఫీసర్ సుధీర్ వివరించారు.

మన్యం బంద్ విజయవంతం

మూతపడిన బ్యాంకులు, వ్యాపార దుకాణాలు, విద్యాసంస్థలు
పలుచోట్ల భారీ ప్రదర్శనలు, మానవహారాలు, ధర్నాలు
మణిపూర్‌లో ఆదివాసీలపై పైశాచిక మారణహోమం ఆపాలి : ఆదివాసీలు

ప్రజాశక్తి - యంత్రాంగం

మణిపూర్‌లో ఆదివాసీలపై కార్పొరేట్, మతోన్మాద శక్తుల పైశాచిక మారణహోమాన్ని ఆపాలని, బిజెపి తీసుకొచ్చిన నూతన అటవీ సంరక్షణ చట్టాన్ని రద్దు చేయాలని, ఏజెన్సీలోని ఖాళీ పోస్టులను స్థానిక ఆదివాసీలతోనే భర్తీ చేయాలని కోరుతూ గురువారం చేపట్టిన ఏజెన్సీ బంద్ విజయవంతమైంది. ఆదివాసీ గిరిజన, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన ఈ బంద్‌లో గిరిజనులు, ఆదివాసీలు స్వచ్ఛందంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వ్యాపార దుకాణాలు, విద్యా సంస్థలు, ప్రభుత్వ కార్యాలయాలను స్వచ్ఛందంగా మూసివేసి బంద్‌కు సహకరించారు. పలుచోట్ల భారీ ప్రదర్శనలు, మానవహారాలు చేపట్టారు.

బుట్టాయగూడెం : మణిపూర్‌లో ఆదివాసీ మహిళలపైన, గిరిజనులపైన సాగుతున్న మారణ హోమాన్ని ఆపాలని, ఆదివాసీ, గిరిజన సంఘాలు సంయుక్తంగా బుధవారం చేపట్టిన మన్యం బంద్ విజయవంతమైంది. మండల కేంద్రంతో పాటు పలు ప్రధానకేంద్రాల్లో బంద్ కొనసాగింది. ఈ సందర్భంగా ప్రభుత్వ

బుట్టాయగూడెంలో..

వేలాది ఇళ్లు, చర్చిలు నేలకూలాయన్నారు. బిజెపి ప్రభుత్వ వివిధ తెగల మధ్య మత విభేదాలు సృష్టిస్తూ కాలయాపన చేస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం స్పందించి మణిపూర్‌లో శాంతిని నెలకొల్పాలని కోరారు. కేంద్ర ప్రభుత్వ నూతన అటవీ సంరక్షణ చట్టం 1980ను నేటి వర్షాకాల పార్లమెంట్ సమావేశంలో సవరించి ఆదివాసీ గ్రామసభకు ఉన్న అధికారాన్ని రద్దుచేశారన్నారు. నూతన అటవీ సంరక్షణ చట్టం అమలైతే అడవుల్లో కార్పొరేట్, మైనింగ్ మాఫియాలు ఆదివాసీలను అడవి నుండి బలవంతంగా గెంటి అధికారం పొందే ప్రమాదం ఉందన్నారు. మన రాష్ట్రంలో గిరిజనేతర బోయ, వాల్మీకులకు ఎస్‌టి హోదా కల్పించి మరో మణిపూర్‌లా మార్చాలని అధికార, ప్రతిపక్ష పార్టీలు కుట్ర చేస్తున్నాయని, దీన్ని ఆదివాసీలు ఐక్యంగా అడ్డుకోవాలన్నారు.

సిఐటియు జిల్లా కార్యదర్శి మొడియం నాగమణి, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి ఉడత వెంకటేష్ దుర్గారావు, గిరిజన సంక్షేమ పరిషత్ మండల అధ్యక్షులు మిర్యాల శ్రీను, ఎఎస్‌పి నాయకురాలు సునీత మాట్లాడుతూ మణిపూర్‌లో ఆదివాసీ మహిళలను నగ్నంగా ఊరేగించి అత్యాచారానికి పాల్పడిన వ్యక్తుల మీద చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం స్పందించి మణిపూర్‌లో దాడులను ఆపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు కారం వెంకటరావు, గిరిజన సమైక్య మండల అధ్యక్ష, కార్యదర్శులు, పిట్ట వీరయ్య, కట్ట వెంకటేశ్వర్లు, ఆదివాసీ గిరిజన సంఘం మండల కార్యదర్శి మడకం ఏసుబాబు, కె.ప్రకాష్, గిరిజన సంక్షేమ పరిషత్ మండల కార్యదర్శి బంధం ప్రసాద్, రజిని, పి.రాంబాబు, ఆదివాసీ మహాసభ నాయకులు రాంబాబు, సత్తిబాబు ఉన్నారు.

కుకునూరు: మండల కేంద్రం కుక్కునూరులో గిరిజన సంఘం, గిరిజన సమాఖ్య ఆధ్వర్యంలో ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా గిరిజన సంఘం మండల కార్యదర్శి పట్ల లక్ష్మయ్య మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు ఎస్.లక్ష్మణరావు, గిరిజన సమాఖ్య నాయకులు వరసా నాగేశ్వరరావు, పాపారావు, బాబూరావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు నాగేంద్రరావు పాల్గొన్నారు

జీలుగుమిల్లి : మణిపూర్‌లో ఆదివాసీలపై మతోన్మాద శక్తుల మారణ హోమాన్ని ఆపాలని, జిఒ3ను చట్టబద్ధం చేయాలని, బోయ, వాల్మీకులను ఎస్‌టి జాబితాలో చేర్చొద్దని, అటవీ హక్కుల చట్టాన్ని యథాతథంగా అమలు చేయాలని కోరుతూ రాష్ట్రవ్యాప్తంగా

వేలేరుపాడులో..

జూనియర్ కళాశాల నుంచి నెహ్రూ బొమ్మ కూడలి వరకూ భారీ ప్రదర్శన, అనంతరం మానవహారం నిర్వహించారు. మణిపూర్‌లో ఆదివాసీలపై కార్పొరేట్, మతోన్మాద శక్తుల పైశాచిక మారణ హోమాన్ని ఆపాలని, బిజెపి చేపట్టిన నూతన అటవీ సంరక్షణ చట్టాన్ని రద్దు చేయాలని, ఏజెన్సీ ప్రాంతాల్లో ఖాళీ పోస్టులను స్థానిక ఆదివాసీలతో భర్తీ చేయాలని, బోయ, వాల్మీకులను గిరిజనుల జాబితాలో చేర్చొద్దని డిమాండ్లతో చేపట్టిన ఈ బంద్‌కు ఆదివాసీ గిరిజన సంఘం మండల అధ్యక్షులు కారం భాస్కర్ అధ్యక్షత వహించారు. ఈ ధర్నానుద్దేశించి ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు తెల్లం రామకృష్ణ మాట్లాడుతూ మణిపూర్‌లో ఆదివాసీలపై మతోన్మాద శక్తులు పైశాచికత్వాన్ని ఆపాలన్నారు. అక్కడి విలువైన అటవీ సంపద, మైనింగ్‌ను కార్పొరేట్ కంపెనీలకు అప్పగించేందుకు అడ్డుగా ఉన్న ఆదివాసీలను అడవి నుండి గెంటివేయాలనే కుట్రలో భాగంగా ఈ మారణ హోమాన్ని సృష్టించడం బాధాకరమన్నారు. మూడు నెలలుగా జరుగుతున్న ఈ దారుణాలకు ఆదివాసీల ఇళ్లు, ఆస్తులు, చర్చిలు ధ్వంసమయ్యాయన్నారు. ఆదివాసీ మహిళల మానప్రాణాలపై దాడి చేస్తూ నేటికీ మణిపూర్ తగలబడుతూనే ఉందన్నారు. ఇప్పటికి 160 మందికిపైగా ప్రజలు చనిపోయారని మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఆంధ్రుల జీవనాడి పోలవరం ప్రాజెక్టు నిర్మాణంపై ఉన్న శ్రద్ధ త్యాగం చేసిన నిర్వాసితులపై లేదన్నారు. ఇప్పటికీ నిర్వాసితుల పరిహారం, ప్యాకేజీ పూర్తిగా ఇవ్వలేదన్నారు. మరోపక్క వరదలు వస్తున్నా ముందస్తు సహాయక చర్యలు తీసుకోవడంలో ప్రభుత్వ జాప్యం స్పష్టంగా కనిపిస్తుందన్నారు. నిర్వాసితుల సమస్యలు పరిష్కరించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మండలంలోని విద్యాసంస్థలు, వాణిజ్య, వ్యాపార సంస్థలు, ప్రభుత్వ కార్యాలయాలు, బ్యాంకులు, వైన్‌షాప్ సంపూర్ణ పోషణ కార్యక్రమాన్ని నిలిపివేశారు. ఈ ధర్నాలో ఆదివాసీ గిరిజన సంఘం నాయకులు చంద్రు బుల్లెమ్మ, కొయ్యం శ్రీను, సిహెచ్.పోతురాజు పాల్గొన్నారు.

వేలేరుపాడు : మణిపూర్‌లో ఆదివాసీలపై కార్పొరేట్ మతోన్మాదశక్తుల పైశాచిక దాడులను ఆపాలని నిరసిస్తూ మన్యం బంద్‌లో భాగంగా మండలంలోని గుల్లవాయి జంక్షన్‌లో ఆదివాసీ జెఎసి ఆధ్వర్యాన రాస్తారోకో నిర్వహించారు. ఈ నిరసనకు ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి ధర్మల రమేష్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా జెఎసి నాయకులు, గిరిజన సమైక్య రాష్ట్ర అధ్యక్షులు కారం ధారయ్య, ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మడివి

కుక్కునూరులో..

గిరిజన సంఘాలు చేపట్టిన మన్యం బంద్ విజయవంతమైంది. మండల కేంద్రంలో వ్యాపార సముదాయాలు, బ్యాంకులు, ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు స్వచ్ఛందంగా మూసివేశారు. ఉదయం నుంచి ఆయా సంఘాల కార్యకర్తలు రోడ్లపైకి వచ్చి బంద్‌ను విజయవంతం చేశారు. ఈ సందర్భంగా గిరిజనుల సమస్యలను పరిష్కరించాలని, వారి చట్టాలకు రక్షణ కల్పించాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం జిల్లా నాయకులు తెల్లం దుర్గారావు, కొండలరావు, సిరిబత్తుల సీతారామయ్య, అప్పారావు, భీమశంకరం, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న విశ్వరూప్

అర్హులందరికీ పథకాలు చేరాలి

అధికారులకు జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి విశ్వరూప్ ఆదేశం

ప్రజాశక్తి - ఏలూరు

పేదల సంక్షేమానికి ప్రభుత్వం అమలుచేస్తున్న కార్యక్రమాలను అర్హులైన ప్రతిఒక్కరికీ అందించేందుకు అధికారులు కృషి చేయాలని రాష్ట్ర రవాణా శాఖ, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి పినిపే విశ్వరూప్ అన్నారు. స్థానిక కలెక్టరేట్‌లోని గోదావరి సమావేశపు హాలులో గురువారం నూజివీడు నియోజకవర్గంలో అమలవుతున్న వివిధ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను జెడ్‌పి చైర్‌పర్సన్ గంటా పద్మశ్రీ, శాసనసభ్యులు మేకా వెంకట ప్రతాప్ అప్పారావు, జెసి బి.లావణ్య వేణి, నూజివీడు సబ్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, జిల్లా అధికారులు, నూజివీడు నియోజకవర్గంలోని వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి మంత్రి సమీక్షించారు. ఈ సందర్భంగా విశ్వరూప్ మాట్లాడుతూ రాష్ట్రంలో పేదప్రజల జీవన ప్రమాణాల స్థాయిని మెరుగుపరిచేందుకు నవరత్నాల కార్యక్రమం ద్వారా విన్నూత్న రీతిలో అనేక సంక్షేమ పథకాలను సిఎం జగన్ అమలు చేస్తున్నారన్నారు. వాటిని అర్హులైన పేదలందరికీ అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలన్నారు. జగనన్న కాలనీల్లో తాగునీరు, విద్యుత్, డ్రెయినేజీ, రోడ్లు వంటి మౌలిక సదుపాయాలు పూర్తి చేయాలన్నారు. నూజివీడు నియోజకవర్గంలో కొన్ని గ్రామాల్లో నివాసానికి యోగ్యం కానీ ప్రాంతాలలో ఇళ్ల పట్టాలు అందించారని, ఆ భూముల్లో లబ్ధిదారులు ఇళ్లు నిర్మించుకునేందుకు విముఖత చూపిస్తున్నారని మంత్రి దృష్టికి ఎంఎల్‌ఎ తీసుకురాగా, వాటి స్థానంలో ప్రత్యామ్నాయ భూములను గుర్తించాలని అధికారులను మంత్రి ఆదేశించారు. జల జీవన్ మిషన్ మొదటి విడత పనులు నూరుశాతం పూర్తయ్యాయని, రెండో విడతలో చేపట్టాల్సిన పనులకు సంబంధించి టెండర్ల ప్రక్రియను ఈనెల 15వ తేదీలోగా పూర్తి చేయాలన్నారు. నూజివీడు నియోజకవర్గంలో మంజూరైన 76 గ్రామ సచివాలయ భవనాలు, 77 రైతు భరోసా కేంద్రాలు, 66 హెల్త్ క్లినిక్ భవనాల నిర్మాణ పనులను సెప్టెంబర్ నెలాఖరులోగా పూర్తిచేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు. 84 పాఠశాలలకు సంబంధించి మంజూరైన 99 పనులను వెంటనే పూర్తి చేయాలన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం విజ్ఞప్తుల్లో 136 పనులను రూ.6.23 కోట్లతో చేపట్టేందుకు మంజూరు చేశారన్నారు. వీటిని త్వరితగతిన పూర్తిచేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. టిడ్కో గృహాలను పూర్తిచేసి లబ్ధిదారులకు అందించాలన్నారు. జలకళ ద్వారా గతంలో 633 బోర్లు వేశారని, వాటికి విద్యుత్ సౌకర్యం కోసం చర్యలు తీసుకోవాలని కోరారు. సాగుకు ఉచిత విద్యుత్‌కు నూజివీడు నియోజకవర్గంలో దరఖాస్తు చేసుకున్న రైతులకు విద్యుత్ సౌకర్యం కల్పించాలని ట్రాన్స్‌కో అధికారులను మంత్రి ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ గంటా పద్మశ్రీ, నూజివీడు సబ్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, డిఆర్‌డిఎ పీడీ విజయరాజు, డ్వామా పీడీ రాము, జిల్లా వ్యవసాయశాఖాధికారి వై.రామకృష్ణ, ఎపి కో ఆపరేటివ్ యూనియన్ లిమిటెడ్ చైర్మన్ దేశిరెడ్డి రాఘవరెడ్డి, వివిధ శాఖల అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

పూర్తిస్థాయిలో దిశా చట్టం అమలుకు కృషి

జిల్లా ఇన్‌ఛార్జి దిశా డిఎస్‌పి మురళీకృష్ణ

ఏలూరు స్పోర్ట్స్: మహిళల కోసం రూపొందించిన దిశా చట్టాన్ని జిల్లాలో పూర్తిస్థాయిలో అమలు చేసేందుకు కృషి చేస్తానని జిల్లా ఇన్‌ఛార్జి దిశా డిఎస్‌పి మురళీకృష్ణ తెలిపారు. ఉమ్మడి జిల్లా దిశ డిఎస్‌పిగా నియమితులైన మురళీకృష్ణ గురువారం జిల్లా కేంద్రం ఏలూరులోని దిశా పోలీస్ స్టేషన్‌లో బాధ్యతలు స్వీకరించారు. 'అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లా ఎస్‌పి మేరీ ప్రశాంతి ఆదేశాల మేరకు పోక్సో కేసుల్లో నిందితులకు త్వరితగతిన శిక్షలు పడేలా ఛార్జ్‌షీట్లు అతితక్కువ సమయంలో కోర్టులో ప్రవేశపెడతామన్నారు. తద్వారా మహిళలు, బాలికలు, యువతులపై అఘాయిత్యాలు, అక్రమాలు చేయాలంటేనే ఒణుకు పుట్టేలా చేస్తామన్నారు. జిల్లావ్యాప్తంగా మహిళా చట్టాలపై గ్రామ మహిళా రక్షణ కార్యదర్శులతో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తామన్నారు. కళాశాలలు ముఖ్య కూడళ్లు తదితర ప్రాంతాల్లో ఈవ్ టీజింగ్‌తో పాటు ఆకతాయిల చర్యలను అరికడతామన్నారు. అదే విధంగా కుటుంబ తగాదా కేసుల్లో భార్యభర్తలకు తగినవిధంగా కౌన్సెలింగ్ ఇచ్చేలా ఏర్పాట్లు చేస్తామన్నారు.

3742 కుటుంబాలకు వరదసాయం

ప్రజాశక్తి - వేలేరుపాడు

మండలంలో వరద పునరావాస సహాయం కింద 35 గ్రామాల్లో 3,742 కుటుంబాలకు రూ.68 లక్షల 93వేలు ఆర్థిక సహాయం అందించే కార్యక్రమం ప్రారంభించినట్లు వేలేరుపాడు తహశీల్దార్ చల్లన్న దొర తెలిపారు. బుధవారం తాట్కూరుగొమ్ము పంచాయతీ పరిధిలోని శుద్ధ గుంపు, శ్రీరామపురం గ్రామాల్లో వరద పునరావాస సహాయం కింద ఆర్థిక సాయం పంపిణీ ప్రారంభించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ ఒక్కరున్న కుటుంబానికి రూ.వెయ్యి, ఇద్దరు మించి ఉన్న కుటుంబానికి రూ.రెండు వేలు చొప్పున అందజేస్తున్నట్లు తెలిపారు. అలాగే ప్రతీ కుటుంబానికి 25 కేజీల చొప్పున బియ్యం, కిలో కందిపప్పు, లీటరు వంటనూనె, కూరగాయలు అందించామన్నారు. ఇప్పటివరకూ 1486 కిలోల బియ్యం, 6,058 కిలోల కందిపప్పు, 6058 లీటర్ల వంట నూనె పంపిణీ చేశామన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం వరద పునరావాస సాయం అందిస్తున్నామన్నారు. గ్రామాల్లో అంటువ్యాధులు ప్రబలకుండా పారిశుధ్యం పనులు వేగవంతం చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కె.లక్ష్మీదేవి, జెడ్‌పిటిసి సభ్యులు గుజ్జు రామలక్ష్మి, ఎంపిటిసి రాంబాబు, ఎంపిడిఒ శ్రీహరి, పంచాయతీ సెక్రటరీ బి.బాబూరావు, విఆర్‌ఒ సంగీతరావు, ప్రజాప్రతినిధి కామినేని వెంకటేశ్వరరావు, వాలంటీర్లు పాల్గొన్నారు.

న్యాయవాది హత్యపై ఐలు ధర్నా

ప్రజాశక్తి - ఏలూరు

మణిపూర్‌లో దారుణాలకు ఒడిగట్టినవారిని కఠినంగా శిక్షించాలని, విజయవాడలో న్యాయవాదిని హత్య చేసిన వారిని కఠినంగా శిక్షించాలని కోరుతూ స్థానిక జిల్లా కోర్టు ఆవరణలో ఆలిండియా లాయర్స్ యూనియన్ ఏలూరు నగర కమిటీ ధర్నా నిర్వహించింది. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా అధ్యక్షురాలు ఓరుగంటి శైలజ మాట్లాడుతూ మణిపూర్‌లోని కొండల్లో విలువైన గ్రీన్ గ్రానైట్లను మనులను ప్రయివేటు వారికి కట్టబెట్టే కేంద్ర ప్రభుత్వ చర్యల్లో భాగంగానే కుకీలపై మెయితీల దాడులు జరుగుతున్నాయన్నారు. మే మూడో తేదీన ఇద్దరు మహిళలను నగ్నంగా ఊరేగించి సామూహిక అత్యాచారం చేసి, వారి కుటుంబానికి సంబంధించిన ఇద్దరిని చంపడం చాలా దారుణమన్నారు. ఐలు ఏలూరు కమిటీ కార్యదర్శి గద్ద విజయభాస్కర్ మాట్లాడుతూ దేశం ఆవేదన చెందేలా మణిపూర్లో మూడు నెలలపాటు దాడులు, విధ్వంసాలు సాగుతుంటే కేంద్ర ప్రభుత్వ చర్యలు బాధ్యతారహితంగా ఉన్నాయని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఆలిండియా లాయర్స్ యూనియన్ నాయకులు జిల్లెళ్లమూడి ప్రసాద్, భీమడోలు ఐలూ నాయకులు పి.రాజారావు, ఏలూరు న్యాయవాదులు ఆంజనేయులు, హెచ్.కిషోర్, జి.కుమార్ పాల్గొన్నారు.

మణిపూర్‌లో అరాచకాలపై నిరసన

ప్రజాశక్తి - పోలవరం

మణిపూర్‌లో గిరిజనులపై జరుగుతున్న దాడులను ఖండిస్తూ మండల కమిటీ ఆధ్వర్యంలో పోలవరం ఏటిగట్టు సెంటర్‌లో నిరసన తెలిపారు. తొలుత జరిగిన సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి గూడెల్లి వెంకట్రావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం గిరిజనులపైన, గిరిజన చట్టాలపైన దాడి చేస్తోందని, దీనిలో భాగంగానే అటవీ హక్కుల చట్టాన్ని రద్దు చేసిందని, మరో పకన మణిపూర్‌లో జాతుల మధ్య చిచ్చు పెడుతూ ఆర్‌ఎస్‌ఎస్ ప్రేరేపిత మూకతో మణిపూర్ గిరిజనులపైన దాడి చేసి పైశాచిక ఆనందం పొందుతుందని విమర్శించారు. క్రూరంగా అల్లర్లు జరుగుతుంటే ప్రధాని మోడీ మాట కూడా మాట్లాడకపోవడం గిరిజనులపై దాడికి ప్రోత్సహించడమేనని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకుని అల్లర్లకు బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమానికి బొరగం భూచంద్రరావు, తామ బాలరాజు, మడివి చలపతి, గంగాదేవి నాయకత్వం వహించారు

పోలవరంలో ఆందోళన..

8న కొబ్బరి రైతుల జిల్లా సదస్సు

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్

కొబ్బరి రైతుల సమస్యలు పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరించడం తగదని, కొబ్బరి రైతులకు గిట్టుబాటు ధర కల్పించి ఆదుకోవాలని ఎపి రైతుసంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్ డిమాండ్ చేశారు. స్థానిక పవర్‌పేటలోని అన్నే భవనంలో కొబ్బరి రైతుల జిల్లా సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సమావేశానికి కొబ్బరి రైతుల సంఘం నాయకులు పానుగంటి అచ్యుతరామయ్య అధ్యక్షత వహించారు. కొబ్బరి రైతుల సమస్యలు చర్చించి తీర్మానాలు ఆమోదించారు. ఈ సమావేశంలో కె.శ్రీనివాస్ మాట్లాడుతూ ఎకరం కొబ్బరితోటకు రూ.60 వేలకు పైగా పెట్టుబడి అవుతోంద న్నారు. చెట్టు నుండి కొబ్బరికాయ కోసి గుట్టగా పోయడానికి కాయకు రూ.నాలుగు ఖర్చవుతుందని చెప్పారు. అనంతరం రైతు సంఘం జిల్లా అధ్యక్షులు నిమ్మగడ్డ నరసింహ, కొబ్బరి రైతుల సంఘం నాయకులు బొల్లి రామకృష్ణ, గుడిబండి రమేష్ రెడ్డి, గంటా పాపారావు మాట్లాడారు..

8న విజయరాయిలో కొబ్బరి రైతులు జిల్లా సదస్సు

ఈనెల ఎనిమిదో తేదీ ఉదయం పెదవేగి మండలం విజయరాయిలోని కోకోనట్ గ్రోయర్స్ అసోసియేషన్ హాలులో కొబ్బరి రైతుల జిల్లా సదస్సు నిర్వహించాలని సమావేశం నిర్ణయించింది. కొబ్బరి కొనుగోలు కేంద్రాలు వెంటనే తెరవాలని, కొబ్బరి రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని సమావేశం తీర్మానం ఆమోదించింది. ఈ సమావేశంలో ఎపి రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కట్టా భాస్కరరావు, బొడ్డు రాంబాబు, కొబ్బరి రైతులు రామిరెడ్డి వెంకట నాగేశ్వరరెడ్డి, బండారు సత్యనారాయణ, వేపూరి శ్రీనివాసరావు, వి.రామారావు, ఎస్.సతీష్‌కుమార్, పి.శ్యామ్‌ప్రసాద్, పి.కృష్ణప్రసాద్‌రెడ్డి, పిఎస్‌ఆర్‌కె సుధాకర్, వి.విజయకుమార్, జె.ఈశ్వర రెడ్డి, వివిధ మండలాల నుండి వచ్చిన కొబ్బరి రైతులు పాల్గొన్నారు.

కొందరికే నవరత్నాలు : ముద్దరబోయిన

ప్రజాశక్తి - ముసునూరు

నవరత్నాల పేరుతో అందించే పథకాలు అరకొరగా అందించి అందరికీ ఇచ్చినట్లు గొప్పగా చెప్పుకోవడం సిఎం జగన్‌కు సర్వసాధారణమైందని నూజివీడు నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి ముద్దరబోయిన వెంకటేశ్వరరావు అన్నారు. మండలంలోని వలసపల్లిలో టిడిపి ఆధ్వర్యంలో గురువారం భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో సంక్షేమ పరిపాలన అంటూ మీటరు నొక్కి ప్రారంభించిన పథకాలు కొందరికి మాత్రమే చేరుతున్నాయని, పలు సాకులు చెబుతూ ప్రతీసంవత్సరం లబ్ధిదారుల సంఖ్యను తగ్గించుకుంటూ పోతున్నారని విమర్శించారు. చంద్రబాబు ప్రవేశపెట్టిన ఎస్‌సి, ఎస్‌టి, బిసి ఆడ బిడ్డలకు పెళ్లి కానుకను రద్దు చేయడం దుర్మార్గమన్నారు. ఎన్నికల సమయంలో ప్రతీఏడాది జాబ్ కాల్యెండరు ఇచ్చి ఉద్యోగాలు ఇస్తామని చెప్పి, చివరికి ఉద్యోగాలు ఇవ్వకపోగా, నిరుద్యోగ భృతి కుడా రద్దు చేశారని తెలిపారు. ఆయిల్‌పామ్ పంటలకు సబ్సిడీ, మొక్కలు ఇవ్వడం లేదని ముద్దరబోయిన వద్ద రైతులు వాపోయారు. తెలుగు యువత రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ గద్దే రఘుబాబు, అట్లూరి రవీంద్ర, మెదరమెట్ల సురేంద్ర, ఎంపిటిసి సూర్యదేవర నాగమంజుల, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

భీమడోలు: సిఎం జగన్ ప్రజలకు రూపాయి ఇచ్చి వంద రూపాయలు గుంజుతున్నారని టిడిపి ఏలూరు పార్లమెంటరీ నియోజకవర్గ అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు విమర్శించారు. ఉంగుటూరు నియోజకవర్గానికి చెందిన టిడిపి మహిళల ఆధ్వర్యంలో మహాశక్తి కార్యక్రమాన్ని గుండుగొలనులో గురువారం నిర్వహించారు. కార్యక్రమానికి టిడిపి మండల శాఖ అధ్యక్షులు సిరిబత్తిన కొండబాబు అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న గన్ని వీరాంజనేయులు మాట్లాడుతూ టిడిపి జాతీయ అధ్యక్షులు చంద్రబాబు భవిష్యత్తుకు గ్యారెంటీ మేనిఫెస్టోలో ప్రతి కుటుంబానికి రూ.1.22 లక్షల లబ్ధి చేకూరుస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపికి చెందిన పలు మహిళా విభాగాల సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


ముసునూరు మండలం వలసపల్లిలో 'భవిష్యత్తుకు గ్యారెంటీలో నాయకులు

బొమ్మినంపాడు సచివాలయంలో

అధికారులు, సర్పంచి మధ్య సమన్వయలోపం

ప్రజాశక్తి - ముదినేపల్లి

మండలంలోని బొమ్మినంపాడు గ్రామ సచివాలయ కార్యదర్శికి, సర్పంచికి మధ్య మనస్పర్థలు తలెత్తాయి. వివరాలిలా ఉన్నాయి. సర్పంచి దారం సుధకు, పంచాయతీ కార్యదర్శి గిరిజకు మధ్య పరిపాలన విషయంలో కొంతకాలంగా వివాదాలు తలెత్తుతున్నాయి. దీంతో సర్పంచి సుధ, కార్యదర్శి గిరిజ తనకు పరిపాలన విషయంలో సహకరించడంలేదని, తక్షణం ఆమెను మార్చాలంటూ ఎంపిడిఒకు గతంలో పలుమార్లు ఫిర్యాదు చేశారు. దీన్ని అధికారులు పట్టించుకోలేదు. ఈ క్రమంలో బుధవారం ఉదయం తన గది తాళాలను గ్రామ వాలంటీర్ దగ్గర ఉన్నాయని, వాటిని తీసుకురావాలని సుధ తన తండ్రిని పంపింది. వాలంటీరు ఇంటివద్ద లేకపోవడంతో అతని తల్లి పొరపాటున సర్పంచి గది తాళం ఇవ్వకుండా సచివాలయ తాళం ఇచ్చింది. దీంతో తాళం తీసుకుని ఆమె తండ్రి ఇంటికి వెళ్లాడు. అయితే ఆ సమయంలో సర్పంచి వేరే పనిలో ఉండటంతో ఆ తాళం బల్లపై పెట్టాడు. ఉదయం పది గంటల సమయంలో సర్పంచి తండ్రి కోరుకొల్లు వెళ్లాడు. దీంతో సచివాలయ ఉద్యోగులు తాళం తీసుకురావాలంటూ అతనికి ఫోన్ చేశారు. ఆమె తండ్రి ఇంటికి వచ్చి ఈ విషయం కుమార్తెకు చెప్పడంతో సర్పంచి సుధ తాళం తీసుకుని వెళ్లే లోగా విఆర్‌ఒ తన విధులకు ఆలస్యమవుతుందని సచివాలయం తాళం పగులు కొట్టించి విధులకు హాజరయ్యారు. దీంతో సర్పంచికి, కార్యదర్శికి, సచివాలయ ఉద్యోగులకు మధ్య మనస్పర్థలు భగ్గుమన్నాయి. వీరిమధ్య వాదోపవాదాలు జరిగాయి. 'మంగళవారం మీ నాన్న వచ్చి సచివాలయానికి తాళం వేసి తన వెంట తీసుకెళ్లాడని, తాళం కావాలంటే తన ఇంటికి వచ్చి తీసుకెళ్లాలని చెప్పడని కార్యదర్శి గిరిజ చెబుతుండగా, సర్పంచి మాత్రం బుధవారం ఉదయం వాలంటీర్ వద్ద ఉన్న తన గది తాళం తీసుకురమ్మని తన తండ్రిని పంపగా పొరపాటున సచివాలయ తాళం ఇచ్చారు' అంటూ సర్పంచి ఆరోపిస్తున్నారు. దళిత సర్పంచిని కావడం వల్లే తనను, తన తండ్రిని అవమానిస్తున్నారని ఆమె ఆరోపిస్తున్నారు. తనను ఇబ్బంది పెట్టాలనే ఈ విధంగా చేస్తున్నారని, దీని వెనుక పెద్దలు హస్తం ఉన్నట్లు ఆమె ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

విమర్శలకు తావులేకుండా పునరావాసం కల్పించాలి

కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్సులో సిఎం జగన్
7,8 తేదీల్లో వరద బాధిత ప్రాంతాల్లో పర్యటన

ప్రజాశక్తి - ఏలూరు

వరద సహాయ పునరావాస కార్యక్రమాల ద్వారా తమను కలెక్టర్లు బాగా చూసుకున్నారనే మాట వరద బాధితుల నుంచి వినిపించాలని సిఎం జగన్ స్పష్టం చేశారు. వరద ప్రభావిత జిల్లాలైన అల్లూరిసీతారామరాజు, ఏలూరు, పశ్చిమగోదావరి, తూర్పుగోదావరి, అంబేద్కర్, కోనసీమ జిల్లాల కలెక్టర్లతో గురువారం జగన్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఎన్నికల కమిషన్ సమీక్షా సమావేశానికి వెళ్లిన కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ విశాఖపట్నం నుండి ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఏలూరు కలెక్టరేట్ నుంచి జాయింట్ కలెక్టర్ బి. లావణ్యవేణి, జిల్లా ఎస్పీ మేరి ప్రశాంతి,నూజివీడు సబ్ కలెక్టర్ ఆదర్శరాజేంద్రన్, ఇన్‌ఛార్జి డిఆర్‌ఒ కె.పెంచల కిషోర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఎం జగన్ మాట్లాడుతూ ఎక్కడా కూడా విమర్శలకు తావులేకుండా సహాయ పునరావాస కార్యక్రమాలను సమర్థవంతంగా జరగాలని కలెక్టర్లను ఆదేశించారు. విపత్తుల సమయంలో ప్రభుత్వం ముందుగానే నిధులు విడుదల చేస్తుందన్నారు. ఇంట్లోకి వరదనీరు వచ్చినా, అలాగే వరద కారణంగా సంబంధాలు తెగిపోయిన వారికి ఖచ్చితంగా నిర్ణయించిన రేషన్ అందించాలని, తాగునీరు కూడా అందించాలని సూచించారు. వరద సహాయక కార్యక్రమాల్లో ఉదారంగా వ్యవహరించాలన్నారు. సహాయ శిబిరాల్లో ఉండి, వారు తిరిగి ఇళ్లకు వెళ్లేటప్పుడు ప్రతి కుటుంబానికి రెండు వేల రూపాయలు, ఒక్కరైతే వెయ్యి రూపాయలు ఇచ్చి పంపించాలన్నారు. వరద వల్ల ఇల్లు ధ్వంసమైతే ఎట్టిపరిస్థితుల్లోనూ వర్గీకరణ చేయకుండా వారందరికీ రూ.10 వేలు సహాయం అందించాలన్నారు. ఏ ప్రాంతానికి వచ్చేది ముందురోజు మాత్రమే తెలియజేసి ఆయా ప్రాంతాల్లో తానే స్వయంగా ఈ నెల 7,8 తేదీల్లో క్షేత్రస్థాయిలో పర్యటించి సహాయ, పునరావాస కార్యక్రమాలు ఏరకంగా చేపట్టారో స్వయంగా పరిశీలిస్తానన్నారు. బాధితులను వివరాలు అడిగి తెలుసుకుంటానన్నారు. వైద్య శిబిరాలను కొనసాగించాలని, పిహెచ్‌సిలు, వైఎస్‌ఆర్ విలేజ్ క్లినిక్స్‌లో సరిపడా మందులు ఉండేలా చూసుకోవాలన్నారు. పాముకాటు మందులను అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. పశువులకు గ్రాసం కొరతలేకుండా చూడాలన్నారు. దెబ్బతిన్న రోడ్లు , కల్వర్టులు తదితర నిర్మాణాల విషయంలో వెంటనే మరమ్మతులు చేపట్టాలన్నారు.

సమీక్షా సమావేశంలో పాల్గొన్న జెసి, ఎస్‌పి, ఇతర అధికారులు

ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాలి

జంగారెడ్డిగూడెం: పట్టణంలో ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాలని మున్సిపల్ ఛైర్‌పర్సన్ బత్తిన నాగలక్ష్మి, డిఎస్‌పి ధనుంజయుడుని కోరారు. గురువారం మున్సిపల్ ఛైర్‌పర్సన్ బత్తిన నాగలక్ష్మి స్థానిక డిఎస్‌పి ధనుంజయుడును మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పట్టణంలో ప్రధాన రహదారి కూడళ్లలో రోజురోజుకూ ట్రాఫిక్ సమస్య ఎక్కువవుతుందని తెలిపారు. ప్రయాణీకులు, ప్రజలు ఇబ్బంది పడకుండా వెంటనే ట్రాఫిక్ సమస్యని పరిష్కరించాలని కోరుతూ డిఎస్‌పి ధనుంజయుడుకి వినతిని అందించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ మాధవ, వైసిపి నాయకులు బత్తిన చిన్న పాల్గొన్నారు.

నేడు చేతివృత్తిదారుల విస్తృత సమావేశం

ఏలూరు టౌన్: చేతి వృత్తిదారుల సమన్వయ కమిటీ జిల్లా విస్తృత సమావేశం ఈనెల నాలుగో తేదీ ఉదయం 10 గంటలకు ఏలూరు అగ్రహారం కెనాల్ రోడ్‌లోని యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలో జరుగుతుందని జిల్లా కన్వీనర్ పిచ్చుక ఆదిశేషు తెలిపారు. సమావేశానికి జిల్లాలోని అన్ని వృత్తి సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొంటారని ఆంధ్రప్రదేశ్ చేతి వృత్తుదారుల సమన్వయ కమిటీ జిల్లా కన్వీనర్ పిచ్చుక ఆదిశేషు గురువారం ఉదయం స్థానిక ఆర్ఆర్ పేటలోని సమన్వయ కమిటీ కార్యాలయంలో విలేకరులకు తెలియజేశారు.

ప్రమాద బాధితునికి టిడిపి సాయం

చింతలపూడి: లింగపాలెం మండలం పాచ్చానగరం గ్రామంలోని శ్రీకాకొల్లు సంజీవరావు బైక్ అదుపు తప్పి కాలు ఫ్రాక్చర్ అయ్యింది. దీంతో ఇంటికే పరిమితమైన ఆయనను చింతలపూడి నియోజకవర్గ టిడిపి యువ నాయకులు సొంగా రోషన్ కుమార్ పరామర్శించి రూ.5 వేలు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు శాఖమూడి వెంకటేశ్వరరావు, సొంగా ఏసు, విస్సంపల్లి వర ప్రసాద్, మరిడి ఉజూరు, సొంగా పండు, ఉప్పులూరి కిరణ్ పాల్గొన్నారు.

నేడు ట్రిపుల్ ఐటీ రెండో జాబితా విడుదల

నూజివీడు రూరల్: ఆర్‌జియుకెటి పరిధిలోని నూజివీడు, ఇడుపులపాయ, శ్రీకాకుళం, ఒంగోలు ట్రిపుల్ ఐటీ ప్రవేశానికి రెండో జాబితా 4న విడుదల చేయనున్నట్లు అడ్మిషన్ల కన్వీనర్ ఆచార్య ఎస్ఎస్ఎస్ వి.గోపాలరాజు గురువారం తెలిపారు. మొదటి కౌన్సిలింగ్ అనంతరము రాష్ట్రవ్యాప్తంగా ఉన్న నాలుగు ట్రిపుల్ ఐటీలో 765 సీట్లు మిగిలి ఉన్నందున, రెండో జాబితా విడుదల చేసి కౌన్సిలింగ్‌ను ఈనెల 9, 10 తేదీలలో నిర్వహిస్తామని తెలిపారు.

ర్యాగింగ్ నిర్మూలనపై అవగాహన

ఏలూరు అర్బన్: వట్లూరులోని సర్ సిఆర్ రెడ్డి ఇంజనీరింగ్ కాలేజీ నందు కళాశాల సిబ్బందికి, యాజమాన్యానికి, విద్యార్థులకు ర్యాగింగ్ నిర్మూలనపైన అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల ప్రకారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఛైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి పురుషోత్తం కుమార్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.రాజేశ్వరి మాట్లాడుతూ యువత జీవనానికి విద్యార్థి దశ ఒక మైలురాయి వంటిదనీ, ఈ విద్యార్థి దశలో వికృత చేష్టలకు పోకుండా సహ విద్యార్థులతో సోదర, స్నేహభావంతో మెలగాలని తెలిపారు. కళాశాలకు చెడ్డపేరు రాకుండా క్రమశిక్షణతో ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్యానల్ లాయర్లు కె.కృష్ణారావు, తెగురిపల్లి సుబ్బారావు, డాక్టర్ వంశీకృష్ణ, సోషల్ వర్కర్ ఎల్.వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

విద్యాకానుక కిట్ల పంపిణీకి చర్యలు

భీమడోలు: మండల పరిధిలోని విద్యార్థులకు జగనన్న విద్యా కానుకలలో భాగంగా పంపిణీ చేయాల్సిన బ్యాగులను స్టాకు రాగానే పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకున్నామని భీమడోలు విద్యాధికారి 1 ఇ.శ్రీనివాసరావు తెలిపారు. మండల పరిధిలోని వివిధ పాఠశాలలకు పంపిణీ చేయాల్సిన జగనన్న విద్యాకానుకలలో అధిక శాతాన్ని పంపిణీ చేశామన్నారు. మండల పరిధిలో 4,849 బ్యాగులు అవసరం కాగా 644 బ్యాగులు తక్కువగా వచ్చాయని వీటి వివరాలను జిల్లా అధికారులకు తెలియజేశామని ఆయన తెలిపారు. ఇదేవిధంగా విద్యార్థులకు పూర్తి స్థాయిలో పంపిణీ చేయగా మ్యాచ్ కాకుండా మిగిలిన 132 బూట్ల జతలను వెనక్కు పంపామన్నారు. పాఠశాలలలో చేరిన విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉండటం, ఇప్పటికే నూరు శాతం బూట్ల పంపిణీ జరిగినందువల్ల విషయాన్ని ఉన్నతాధికారులకు తెలియజేశామన్నారు.

176వ రోజుకు 'గడప గడపకూ మన ప్రభుత్వం'

పోలవరం: మండలంలోని ఎల్ఎన్‌డి పేట గ్రామపంచాయతీ పరిధిలో గురువారం 176వ రోజు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోలవరం నియోజకవర్గం ఎంఎల్‌ఎ తెల్లం బాలరాజు, జిల్లా ఎంపిపి సంఘాల అధ్యక్షులు, పోలవరం ఎంపిపి సుంకర వెంకట రెడ్డి, ఎంపిడిఒ జి.శ్రీను పాల్గొన్నారు. ఎంఎల్‌ఎ బాలరాజు గ్రామంలో గడప గడపకి తిరుగుతూ జగనన్న ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం ఇస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి కుటుంబానికి చేరాలనే సంకల్పంతోనే ముఖ్యమంత్రి ఈ కార్యక్రమాన్ని చేపట్టారని అన్నారు. అదేవిధంగా స్థానిక పాఠశాలలను సందర్శించి, విద్యార్థులతో మాట్లాడి, గ్రామంలో ఉన్న పలు సమస్యలను తెలుసుకుని వాటిని తక్షణమే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంల మండల అధ్యక్షులు బుగ్గమురళీకృష్ణ, వైస్ ఎంపిపి మీడియం సింగరాజు, సిఐ కె.విజయబాబు, ఎస్ఐ ఎస్ఎస్ పవన్ కుమార్ పాల్గొన్నారు

డైమండ్ లయన్స్ క్లబ్ నూతన కమిటీ ఎన్నిక

భీమడోలు: డైమండ్ లయన్స్ క్లబ్ ఆవిర్భావం సందర్భంగా తొలి అధ్యక్షులుగా పొలసానిపల్లి గ్రామానికి చెందిన బొబ్బ రమేష్ ఎన్నికయ్యారు. భీమడోలు డైమండ్ లయన్స్ క్లబ్ ఆవిర్భావ కార్యక్రమం గురువారం క్లబ్ జిల్లా మొదటి వైస్ ప్రెసిడెంట్ కాకరాల వేణుబాబు అధ్యక్షతన జరిగింది. కార్యక్రమానికి అతిథులుగా జిల్లా కార్యవర్గ సభ్యులు ఎల్.వెంకటేశ్వరరావు, యర్రం రాజు, జడ్‌సి.ప్రసాద్ హాజరయ్యారు. భీమడోలు డైమండ్ లయన్స్ క్లబ్ నూతన అధ్యక్షుడిగా బొబ్బ రమేష్‌తో పాటు కార్యదర్శిగా ఈతకోట సత్యకృష్ణ, కోశాధికారిగా ఎం.కృష్ణకుమారి, సభ్యులుగా సీమకుర్తి మురళి, పి.మల్లికార్జున రావు, కె.లీలాకృష్ణ ఎన్నికయ్యారు. వీరితో కాకరాల వేణుబాబు ప్రమాణ స్వీకారం చేయించారు.

నేరాలు - ఘోరాలు

గోవులు తరలిస్తున్న వారిపై కేసు

ప్రజాశక్తి - జీలుగుమిల్లి

బొలిరో వాహనంలో అక్రమంగా గోవులను తరలిస్తున్న వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ వి.చంద్రశేఖర్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం జాతీయ రహదారిపై వాహన తనిఖీలు చేస్తుండగా శ్రీకాకుళం జిల్లాకు చెందిన గొర్ల అమ్మ నాయుడు బొలిరో వాహనంలో అక్రమంగా 19 ఆవు, గిత్త దూడలను తెలంగాణ రాష్ట్రానికి కబెలలకు తరలిస్తున్నారన్నారు. జీలుగుమిల్లి సమీపంలో పట్టుకొని విఆర్‌ఒ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామన్నారు. ఆవులను, గిత్త దూడలను గోశాలకు తరలించినట్లు తెలిపారు.

పేకాట శిబిరాలపై దాడి

ప్రజాశక్తి -ముసునూరు

పేకాట శిబిరంపై దాడి చేసి నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నట్లు ఎస్ఐ యం.కుటుంబరావు తెలిపారు. గురువారం మండలంలోని ఎల్లాపురం గ్రామంలో రహస్యంగా పేకాట ఆడుతున్నట్లు సమాచారం అందడంతో ఎస్ఐ యం.కుటుంబరావు తమ సిబ్బందితో కలిసి దాడి నిర్వహించారు. నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి రూ.20,20 నగదును స్వాదీన పరుచుకున్నట్లు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

చింతలపూడి: పేకాట స్థావరంపై చింతలపూడి ఎస్ఐ ప్రసాద్ తమ సిబ్బందితో మెరుపు దాడులు నిర్వహించారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం చింతలపూడి మండలంలో మేడిశెట్టి వారిపాలెం పేకాట స్థావరంపై పోలీసుల దాడి చేసి 11 మంది వ్యక్తులను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి రూ.7 లక్షల 1650 నగదు, 11 సెల్ ఫోన్లు, నాలుగు ద్విచక్ర వాహనాలను స్వాధీన పరుచుకున్నట్లు తెలిపారు.

బత్తులవారిగూడెంలో రోడ్డు ప్రమాదం

ప్రజాశక్తి - నూజివీడు రూరల్

బత్తుల వారి గూడెంలో గురువారం బైకును ఎదురుగా వచ్చిన కారు ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో వెల్వడం గ్రామానికి చెందిన ప్రత్తిపాటి విష్ణు(38) తీవ్ర గాయాలు పాలయ్యాడు. 108 అంబులెన్స్‌లో క్షతగాత్రున్ని నూజివీడు ఏరియా ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స నిర్వహించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం విజయవాడకు వైద్యులు రిఫర్ చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం - ప్రజల పక్షం
పత్రిక పంపిణీలో ఇబ్బందులున్నవారు ఈక్రింది నెంబర్లను సంప్రదించండి
ఏలూరు జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 94900 99190
పశ్చిమగోదావరి జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 83339 88814

'జగనన్న సురక్ష' విజయవంతం

61,179 ధ్రువ పత్రాలు పంపిణీ : ఎంఎల్‌ఎ ఎలిజా



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎంఎల్‌ఎ ఎలిజా

ప్రజాశక్తి - జంగారెడ్డిగూడెం

చింతలపూడి నియోజకవర్గంలో ఉన్న 90 సచివాలయాల ద్వారా జగనన్న సురక్ష కార్యక్రమంలో 61,179 ధృవ పత్రాలు పంపిణీ చేయడం జరిగిందని ఎంఎల్‌ఎ ఎలిజా తెలిపారు. గురువారం స్థానిక ఎంఎల్‌ఎ క్యాంప్ కార్యాలయంలో జగనన్న సురక్ష కార్యక్రమం విజయవంతంపై హర్షం వ్యక్తం చేస్తూ విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఎ మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్రం వచ్చిన నాటి నుంచి దేశంలో ఎక్కడా జగనన్న సురక్ష మాదిరిగా ప్రభుత్వ అధికారులు, పాలనను ప్రజల వద్దకు తీసుకువెళ్లడం జరగలేదని తెలిపారు. రాష్ట్రంలో ఇప్పటికే సచివాలయాలు, వాలంటీర్ల వ్యవస్థ ద్వారా పాలనను ముఖ్యమంత్రి జగన్ గ్రామస్థాయికి అందించారన్నారు. కుల, మత, రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాలు పూర్తిస్థాయిలో అందించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా 1.46 కోట్ల గృహాలు సర్వే చేయడం జరిగిందని తెలిపారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో 93.51 లక్షల మందికి ధృవపత్రాలు జారీ చేయడం జరిగిందన్నారు. జగనన్న సురక్ష ద్వారా ప్రజలకు మేలు చేసిన ముఖ్యమంత్రి జగన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ బత్తిన నాగలక్ష్మి, మహిళా శిశు సంక్షేమ శాఖ రీజినల్ ఛైర్మన్ వందనపు సాయి బాల పద్మ, వైసిపి పట్టణ అధ్యక్షులు పిపిఎన్ చంద్రరావు, బత్తిన చిన్న పాల్గొన్నారు.

భూ కబ్జాలను అరికడతాం

ఇటీవల పట్టణంలో పలువురిని కలవరపాటుకు గురి చేస్తున్న భూ కబ్జాలను వెల్లడి చేస్తే అధికారులను ఆదేశించి అరికడతామని ఎంఎల్‌ఎ ఎలిజా అన్నారు. ఇటీవల పట్టణంలో వివాదాస్పదమైన భూ కబ్జాల సమస్యను స్థానిక కార్యకర్తలు ఎంఎల్‌ఎ దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన ఆయన భూ కబ్జా జరిగిందంటే ఎవరో ఒకరికి అన్యాయం జరుగుతుందని అన్నారు. సామాన్యులకు నష్టం కలుగకుండా చర్యలు చేపట్టాల్సిన బాధ్యత అధికారులు, ప్రభుత్వంపై ఉందన్నారు. అలాగే ఫామాయిల్ ఫ్యాక్టరీ వ్యర్థాలపై సమస్యను పరిష్కరించాలని అడుగగా ఈ సమస్య తన దృష్టికి వచ్చిందని తెలిపారు. తగిన విధంగా పరిష్కారం చేయడానికి కృషి చేస్తానన్నారు.

కలిదిండి : దరఖాస్తు చేసుకున్న వారికి తక్షణ పరిష్కారం చూపడంలో జగనన్న సురక్ష దోహదపడిందని కైకలూరు నియోజకవర్గ ఎంఎల్‌ఎ దూలం నాగేశ్వరరావు అన్నారు. స్థానిక ఎఎంసి కార్యాలయంలో జగనన్న సురక్ష ముగిసిన సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ జగనన్న సురక్ష నియోజకవర్గ పరిధిలోని 79 సచివాలయాల్లో జగనన్న సురక్ష నిర్వహించామన్నారు. దరఖాస్తు చేసుకుని అర్హులైన 30,886 మందికి సర్టిఫికెట్స్ మంజూరు చేయడం జరిగిందన్నారు. ఎంపిపి చందన ఉమామహేశ్వరరావు, రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ నంబూరి శ్రీదేవి, వైస్ ఎంపిపిలు కనకదుర్గా రాణి, నాగలక్ష్మి, ఎఎంసి ఉపాధ్యక్షులు పాము రవికుమార్, సర్పంచిలు ఎం.మారుతీ ప్రసన్న, ఎస్.మీనా సరస్వతి, డి.నాగలక్ష్మి, జి.ఏసుబాబు పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికుల సమస్యల పరిష్కారానికి నేడు ధర్నా : సిఐటియు

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్

పారిశుధ్య కార్మికులకు, ఉద్యోగులకు 5 నుంచి 24 నెలల బకాయి జీతాలు వెంటనే ఇవ్వాలని 4న జిల్లా కలెక్టరేట్ వద్ద జరిగే ధర్నాలో గ్రామపంచాయతీ కార్మికులు, ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా కమిటీ తెలిపింది. జీవో నెంబర్ 132, 680 అమలు చేయాలని కోరుతూ ఈనెల 4న ధర్నా నిర్వహిస్తున్నట్లు సిఐటియు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆర్.లింగరాజు, డిఎన్‌విడి ప్రసాద్‌లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ గ్రామ పంచాయతీలో పనిచేస్తున్న సిబ్బంది 5 నుంచి 24 నెలలుగా జీతాలు లేక అనేక అవస్థలు పడుతున్నారని తెలిపారు. గ్రామ పంచాయతీల కార్మికులకు పిఎఫ్, ఇఎస్ఐ అమలు చేయాలని, గుర్తింపు కార్డులు ఇవ్వాలని, టెండర్లతో సంబంధం లేకుండా జీతాలు చెల్లించాలని అనేక ఆదేశాలు జారీ చేసినప్పటికీ అవేవీ అమలు కావడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వస్తే తమ బతుకులు మారుతాయని ఎదురుచూసిన కార్మికులకు నిరాశే ఎదురైందన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీల కార్మికులు, ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని వారు కోరారు. కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని ధర్నాను జయప్రదం చేయాలని వారు తెలియజేశారు.

కొయ్యలగూడెం: పంచాయతీ కార్మికులు గ్రీన్ అంబాసిడర్స్ పెండింగ్ వేతనాలు విడుదల చేయాలని 4న కలెక్టరేట్ ముందు చేపడుతున్న ధర్నాను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు శుక్లబోయిన రాంబాబు తెలిపారు. ఎపి గ్రామ పంచాయతీ ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ యూనియన్(సిఐటియు) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు జిల్లా కలెక్టరేట్ వద్ద పంచాయతీ వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ జరుగుతున్న ధర్నాను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. గురువారం పంచాయతీ వర్కర్స్ సమస్యలపై కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు శుక్లబోయిన రాంబాబు మాట్లాడుతూ గ్రామాలను పరిశుభ్రం చేస్తూ ప్రజారోగ్యం, పర్యావరణాన్ని కాపాడుతూ, చాలీచాలని వేతనాలతో బతుకీడుస్తున్న కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమయ్యిందన్నారు. వారి సమస్యలను పరిష్కరించాలని చేపట్టే ధర్నాను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ వర్కర్స్ డి.ప్రసాద్, జి.గోపి, ఎం.వెంకట్రావు, రాములమ్మ, లక్ష్మీ, రాజు, జి.భాస్కరరావు, జి.శ్రీను పాల్గొన్నారు.

సున్నం రాజయ్యకు నివాళి

ప్రజాశక్తి - జీలుగుమిల్లి

మూడుసార్లు ఎంఎల్‌ఎ అయిన కామ్రేడ్ సున్నం రాజయ్య ఎంతో నిరాడంబరంగా ఉంటూ, సిపిఎం లక్ష్యాలకు అనుగుణంగా తుది శ్వాస విడిచే వరకూ పనిచేశారని సిపిఎం మండల కార్యదర్శి తెల్లం దుర్గారావు అన్నారు. మాజీ ఎంఎల్‌ఎ, సిపిఎం రాష్ట్ర నాయకులు కామ్రేడ్ సున్నం రాజయ్య మూడో వర్ధంతి సభ గురువారం స్థానిక సిపిఎం కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సభకు పార్టీ మండల కార్యదర్శి వర్గ సభ్యులు సిరి బత్తుల సీతారామయ్య అధ్యక్షత వహించారు. అనంతరం సంతాప సభను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పార్టీ మండల కార్యదర్శి తెల్లం దుర్గారావు మాట్లాడుతూ 2020లో కరోనా మహమ్మారి రాజయ్యను బలి తీసుకోవడం పార్టీకి, ఈ ప్రాంత గిరిజనులకు తీరని నష్టాన్ని మిగిల్చిందన్నారు. ఇతర ఎంఎల్‌ఎలు కోట్లాది రూపాయలు పోగేసుకుంటున్న తరుణంలో ఆయన సొంత ఆస్తులు గిరిజనుల కోసం, పేదల కోసం దానం చేశారని కొనియాడారు. అటవీ హక్కుల చట్టంలోను ఉపాధి హామీ చట్టాలను, పీసా చట్టాలు తీసుకురావటంలో ఆయన కృషి మరువలేనిదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యులు ఎన్‌వి అప్పారావు, చిట్టి బొమ్మ కొండలరావు, వంశీ, నల్ల భీమశంకరం, వారా వెంకటేశ్వరావు పాల్గొన్నారు.

నాసా బహుకరించిన సర్టిఫికెట్లతో విద్యార్థులు..

నాసా పోటీల్లో శ్రీ చైతన్య విద్యార్థులకు ద్వితీయస్థానం

భీమడోలు: అమెరికా దేశానికి చెందిన నాసా స్పేస్ సెంటర్ ప్రపంచ వ్యాప్తంగా 26 దేశాల స్థాయిలో నిర్వహించిన పోటీలలో శ్రీచైతన్య పాఠశాలకు చెందిన విద్యార్థులు ద్వితీయ స్థానాన్ని పొందారు. భారతదేశం నుంచి పాల్గొన్న 54 పాఠశాలలకు చెందిన విద్యార్థులతో పాటు, పోటీలలో పాల్గొన్న శ్రీ చైతన్య పాఠశాలకు చెందిన విద్యార్థులు జాతీయ స్థాయిలో ద్వితీయ స్థానాన్ని దక్కించుకున్నారన్నారని ప్రిన్సిపల్ డి.సోహిని తెలిపారు. జనాభా పెరుగుతున్న నేపథ్యంలో 'జనవాసాలకు అవకాశం గల గ్రహాలపై జీవనం' అనే అంశంపై నాసా స్పేస్ సెటిల్‌మెంట్ ప్రోగ్రాం 2022-23 పోటీలను నిర్వహించారన్నారు. సదరు పోటీలలో పాల్గొన్న 12 మంది విద్యార్థులు సంయుక్తంగా సమర్పించిన ప్రాజెక్టుకు జాతీయ స్థాయిలో ద్వితీయ స్థానం దక్కిందని ప్రిన్సిపల్ తెలిపారు. గురువారం పాఠశాలలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ప్రాజెక్టులో పాల్గొన్న 12 మంది విద్యార్థులకు నాసా బహుకరించిన సర్టిఫికెట్లు, బహుమతులను ప్రిన్సిపల్ వారికి అందజేసి అభినందించారు.

ఎస్ఐని కలిసిన నాయకులు

ముదినేపల్లి: ఇటీవల ముదినేపల్లి ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన వెంకటకుమార్‌ను గురువారం పలువురు నాయకులు కలిసి అభినందనలు తెలిపారు. మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షులు శేవా నాగ జగన్ బాబూరావు, మాదిగ దండోరా రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏసుపోగు దానియేలు, కృష్ణ, ఉభయ గోదావరి జిల్లాల ముదిరాజ్ సంఘం అధ్యక్షులు కె.విష్ణువర్ధన్, సర్పంచి పేరే రామకృష్ణ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపి, శాలువ కప్పి, పూలమాలలతో సత్కరించారు.

వైవి రావును ఆదర్శంగా తీసుకోవాలి

జయంతి సందర్భంగా 30 మంది రక్తదానం

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్

రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగ, కార్మికుల హక్కుల రక్షణకు, సమస్యల పరిష్కారానికి ఎంతో కృషి చేసిన ఎపిపిటిడి ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర నాయకులు వైవి రావు పోరాట పటిమను నాయకులు, కార్యకర్తలు ఆదర్శంగా తీసుకోవాలని ఎంప్లాయిస్ యూనియన్ ఏలూరు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కెవి రాఘవులు, బి.రాంబాబు పిలుపునిచ్చారు. గురువారం ఏలూరు ఎంప్లాయిస్ యూనియన్ కార్యాలయం కపర్ది భవనంలో వైవి రావు 61వ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో సుమారు 30 మంది యూనియన్ నాయకులు, కార్యకర్తలు తమ రక్తాన్ని దానం చేశారు. రక్తదాన శిబిరాన్ని ఎపిఎస్ఆర్‌టిసి ఏలూరు జిల్లా డిపిటిఒఎన్‌వి ఆర్ వరప్రసాద్ ప్రారంభించారు. ఏలూరు ఆశ్రం ఆస్పత్రి వైద్యులు, వారి సిబ్బంది కార్మికుల వద్ద రక్తాన్ని సేకరించారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి జిల్లా కన్వీనర్ బండి వెంకటేశ్వర్ రావు, ఎంప్లాయిస్ యూనియన్ జోనల్ ప్రెసిడెంట్ ఎంఎస్ రావు, ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా కోశాధికారి జి.భాస్కరరావు, ఏలూరు డిపో కార్యదర్శి వై.శ్రీనివాస్, ఆర్గనైజింగ్ సెక్రటరీ పి.ముని కృష్ణ, కోశాధికారి డి.ఆంజనేయులు, నూజివీడు డిపో ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు ఎం.గంగాధర్, కార్యదర్శి ఆర్.శ్రీనివాసరావు పాల్గొన్నారు. రక్తదానం చేసిన వారిలో నూజివీడు డిపోకు చెందిన పి.కృష్ణ 59వ సారి రక్తాన్ని దానం చేశారు.

వరద బాధితులకు సాయం : టిడిపి

వరద బాదితులకు కూరగాయలందిస్తున్న టిడిపి నాయకులు

ప్రజాశక్తి - వేలేరుపాడు

వేలేరుపాడు, కుక్కునూరు మండలాల్లోని గోదావరి వరద బాధితులను జిల్లా టిడిపి ఆధ్వర్యంలో పాలకొల్లు ఎంఎల్‌ఎ నిమ్మల రామానాయుడు, జిల్లా పార్టీ అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు, దెందులూరు మాజీ ఎంఎల్‌ఎ చింతమనేని ప్రభాకర్, ఏలూరు నియోజకవర్గం ఇంఛార్జి బడేటి రాధాక్రిష్ణయ్య, పోలవరం నియోజకవర్గం కన్వీనర్ బొరగం శ్రీనివాసులు కలిసి పరామర్శించారు. అనంతరం ఒక్కొక్క కుటుంబానికి 10 కేజీల కూరగాయలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బుట్టాయగూడెం మండల కేంద్రంలో జరిగిన మీడియా సమావేశంలో నాయకులు మాట్లాడుతూ గోదావరి వరదల వలన వెలేరుపాడు, కుక్కునూరు మండలాల్లో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని, ప్రభుత్వం ఏదో తూతూమంత్రంగా సహాయక చర్యలు తప్ప పూర్తి స్థాయిలో న్యాయం చేయటం లేదని తెలిపారు. ఆర్అండ్ఆర్ ప్యాకేజీలు ఇచ్చి, పునరావాసం కల్పించాల్సిన ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తుందన్నారు. ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా నిర్వాసితులను ఆదుకోవాలని, ప్యాకేజీలు అందించి పునరావాస కాలనీలకు తరలించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మొగపర్తి సొంబాబు, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ యంత్రప్రగడ శ్రీనివాస్, జిల్లా తెలుగురైతు కార్యదర్శి గద్దె అబ్బులు, జిల్లా అధికార ప్రతినిధి జారం చాందినీ విద్యా సాగరిక, జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు చింతల వెంకటరమణ, కుందుల శ్రీను, కోఆర్డినేటర్ మనెల్లి బాలు పాల్గొన్నారు.

పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

ప్రజాశక్తి - చింతలపూడి

చింతలపూడిలో మాట్లాడుతున్న సూపర్‌వైజర్ లీలాకుమారి

నవజాత శిశువు ఆరోగ్యంగా పెరగడానికి తల్లిపాలు ఎంతగానో దోహదపడతాయని చింతలపూడి అంగన్‌వాడీ సూపర్ వైజర్ లీలా కూమరి తెలిపారు. పట్టణంలో సుప్రింపేట 3 చార్లెస్ నగర్‌లో తల్లిపాల వారోత్సవాలు గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రకృతి సిద్ధంగా లభించే పాలు బిడ్డకు ఎంతో మేలు చేస్తాయని, తల్లిపాలల్లో వివిధ రకాల పోషకాలుంటాయని, అవి శిశువు పెరుగుదలకు ఉపకరిస్తాయని అన్నారు. పుట్టిన వెంటనే బిడ్డకు గంటలోపు ముర్రుపాలు పట్టిస్తే సహజంగా రోగ నిరోధక శక్తి పెరిగేలా చేస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎఎన్ఎం దేవమాత, అంగన్‌వాడీ టీచర్ మణి పాల్గొన్నారు.

ఏలూరు టౌన్: స్థానిక 9 వ డివిజన్ కోడ్ నెంబర్ 79, 80, 81, 82, 85 అంగన్‌వాడీ కేంద్రాల వద్ద తల్లిపాల వారోత్సవాలు గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా 9 వ డివిజన్ కార్పొరేటర్ సబ్బన శ్రీనివాసరావు, మహిళా సంరక్షకురాలు జ్ఞాన సుందరిలు పాల్గొన్నారు. ఆశాలు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు. కార్పొరేటర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ తల్లిపాలతో బిడ్డకు సంపూర్ణ ఆరోగ్యం పెరుగుతుందన్నారు. వ్యాధినిరోధక శక్తి కూడా ఉంటుందని తెలిపారు.

టి.నరసాపురం: పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం చేకూరుతుందని సర్పంచి మోదుగు సునంద తెలిపారు. స్థానిక పంచాయతీ పరిధిలోని మెట్టగూడెం అంగన్‌వాడీ కేంద్రంలో గర్భిణీలు, బాలింతలకు టేక్ హోమ్ రేషన్ కిట్‌లను గురువారం ఆమె పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణీలకు, బాలింతలకు పది రకాల పౌష్టికాహార వస్తువులు పంపిణీ చేయడం ద్వారా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి సంపూర్ణ ఆరోగ్యం చేకూరుస్తున్నారని తెలిపారు. తల్లి పౌష్టికాహారం తీసుకుంటే ఆరోగ్యవంతమైన బిడ్డకు జన్మనిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు దేవరపల్లి సీతా రామ ప్రసాద్, కన్నం సర్వేశ్వర రావు పాల్గొన్నారు.

భీమడోలు: ఐసిడిఎస్ ప్రాజెక్టు స్థాయిలో గర్భిణీలకు, బాలింతలకు ప్రత్యేకించిన టేక్ హోం రేషన్ కార్యక్రమాన్ని భువనపల్లిలో ఎంఎల్‌ఎ పుప్పాల వాసు బాబు శుక్రవారం ప్రారంభించనున్నారని సిడిపిఒ కెవి.విజయలక్ష్మి తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా 937 మంది బాలింతలకు, 788 మంది గర్భిణీలకు 12 రకాల సరుకులను అందజేయనున్నామన్నారు. ఇదే క్రమంలో 7 నెలల నుంచి మూడు సంవత్సరాల మధ్య వయస్కులైన 600 మంది పిల్లలకు బాలామృతాన్ని అందజేయనున్నామన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో వచ్చే 3, 5 సంవత్సరాల మధ్య వయస్కులైన పిల్లల కోసం ప్రత్యేకించిన పూర్వ పాఠశాల విద్య ద్వారా 4 వేల 130 మంది పిల్లలకు లబ్ధి చేకూరనుందని, ప్రభుత్వపరంగా వివిధ సహాయాలు వారికి అందుతున్నాయని సిడిపిఒ తెలిపారు.

జనసేన వాలంటీర్ల కృషి అభినందనీయం

ఉంగుటూరు: నియోజక వర్గంలో జనసేన క్రియాశీల సభ్యత్వ నమోదులో జిల్లాలో ప్రథమ స్థానం సాధించడానికి క్రియాశీల వాలంటీర్లు కృషి అభినందనీయమని జనసేన ఉంగుటూరు నియోజకవర్గ ఇంఛార్జి పత్సమట్ల ధర్మరాజు తెలిపారు. గురువారం ఉంగుటూరు గ్రామంలోని జనసేన కార్యాలయం వద్ద క్రియాశీల వాలంటీర్ల సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ధర్మరాజు మాట్లాడుతూ జనసేన అధినేత పవన్ కళ్యాణ్ జనసైనికులకు ప్రమాద బీమా కల్పించి వారి కుటుంబాలను ఆదుకుంటున్నారని పేర్కొన్నారు.

పోలవరం: క్రియాశీలక సభ్యత్వం కిట్లు పంపిణీ కార్యక్రమం రేపల్లెవాడ గ్రామంలో మండల అధ్యక్షులు గుణపర్తి వెంకట సత్యనారాయణ ఆధ్వర్యంలో చేపట్టడం జరిగింది.

రవికుమార్ కుటుంబానికి ఆర్థిక సాయం

పోలవరం మండలంలోని కొత్త నూతన గూడెం గ్రామంలో గత కొన్ని నెలల క్రితం జనసేన కార్యకర్త డిఆర్‌డిఎస్ సభ్యులు బదిరెడ్డి రవికుమార్ మరణించిన కారణంగా వారి కుటుంబానికి జిల్లా ప్రధాన కార్యదర్శి కరాటం సాయి సహాయంతో చిర్రీ బాలరాజు, తోట రవి రూ.50 వేలు ఆర్థిక సహాయం అందించారు.

MUNICIPAL CORPORATION, ELURU

e-PROCUREMENT TENDER NOTICE No. 193-198/15th FC, GGMP Grant & General /2023-24, Dated: 02-08-2023

The Commissioner, Municipal Corporation, Eluru, invites tenders from interested, eligible bidders for **"Supply and Delivery of JCB 30, Supply of Skid Steer Loader, Construction of Multipurpose Community Hall, Repairs to various bridges, Providing Tree Guards and Supply of 2 Colours Dust Bins in Municipal Corporation, Eluru"** Total No of works is 6 with an amount of **Rs.81.61 Lakhs.**

Tender schedules are available on e-procurement market place from 04-08-2023. Last date of receipt of tenders is 10-08-2023. Further details can be seen at e-procurement market place at **www.apeprocurement.gov.in** or contact Commissioner Municipal Corporation, Eluru, Eluru District (Phone / Fax : 08812 - 245990)

Sd/- **COMMISSIONER,** Municipal Corporation, Eluru

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

ఏలూరు: విద్యుత్ మరమ్మత్తులు, చెట్లు కొట్టుట కారణంగా సిద్ధార్థ ఫీడరు, 33/11 కెవి శనివారపు పేట సబ్ స్టేషన్ నందు 4న శుక్రవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకూ విద్యుత్ సరఫరా నిలిపివేయబడునని విద్యుత్ శాఖ ఎక్జిక్యూటివ్ ఇంజనీరింగ్ ఆపరేషన్ టి.శశిధర్ తెలిపారు. విద్యుత్ వినియోగదారులు సహకరించవలసినదిగా కోరారు.

పూడికతీత పనులు పరిశీలన

ముదినేపల్లి: ఇటీవల కురిసిన అకాల వర్షాల కారణంగా మండలంలో ముంపుకు గురైన పొలాల్లోని నీరు బయటకు పోయేందుకు జిల్లా అధికారులు అదేశాలు మేరకు మండలస్థాయి అధికారులు చర్యలు చేపట్టారు. గురువారం వ్యవసాయ శాఖ అధికారులు పలు గ్రామాల్లో పర్యటించి ముంపు పొలాలు పరిశీలించారు. ఈ సందర్భంగా ముంపుకు గురై నీట మునిగిన పొలాల్లో మురుగునీరు బయటకు పోయేందుకు రైతులంతా కలిసి సమన్వయంతో పని చేయాలన్నారు. ఈ పూడిక తీత పనులను మండవల్లి ఎడిఎ జి.వెంకటమణి, పంచాయతీ కార్యదర్శి టివి.సారథి, వ్యవసాయ, ఇరిగేషన్, డ్రయినేజీ శాఖల అధికారులు పర్యవేక్షించారు.

ఆలయ అభివృద్ధికి విరాళం

ముదినేపల్లి: మండలంలోని శ్రీహరిపురం షిరిడీ సాయిబాబా ఆలయంలో నూతనంగా నిర్మించనున్న అద్దాల మండపం నిర్మాణం నిమిత్తం గురువారం దాత విరాళం అందజేశారు. మండలంలోని వడాలికి చెందిన వీరమల్లు సత్యనారాయణ రత్నకుమారి దంపతుల కుమారుడు వీరమల్లు కేదార్ రూ.25 వేలు అద్దాల మండలం నిర్మాణం నిమిత్తం సాయిబాబా ఆలయ ఛైర్మన్ పరసా ఏడుకొండలుకు అందజేశారు.

ఓటర్ల జాబితా పరిశీలన

నూజివీడు రూరల్: పట్టణంలో అమ్మవారి తోట 12వ వార్డులో గురువారం ఓటర్ లిస్ట్ వెరిఫికేషన్ కొనసాగిస్తున్నారు. వార్డు పరిధిలోని 642 ఓటర్లకుగాను సచివాలయ సెక్రటరీ పరిశీలన చేస్తున్నారు. మరణాలు, చేర్పులు, మార్పులు, కొత్త ఓటు నమోదు, ఆధార్ లింకింగ్ వంటి అంశాలపై ఓటర్లకు అవగాహన కల్పిస్తున్నారు. ఉన్నతాధికారుల ఆదేశంతో ఇంటింటికి పర్యటించి ఓటర్ లిస్ట్ వెరిఫికేషన్ చేస్తున్నారు.

పాస్‌పోర్టు పోయినది

పాల సత్యనారాయణ, తండ్రి: రామారావు అను నేను నా యొక్క పాస్‌పోర్టు పడిపోయినది. సోమరాజు చెరువు నుండి వయ కొతలపర్రు మీదుగా పెనుగొండ వస్తుండగా నా యొక్క పాస్‌పోర్టు పోయినది. పాస్‌పోర్టు నెంబర్: **T8565136** గల పాస్‌పోర్టు ఎవరికైనా దొరికిన యెడల ఈ క్రింది అడ్రస్‌కు తెలియజేయగలరు.

పాల సత్యనారాయణ
తండ్రి: రామరావు, సోమరాజు చెరువు,
పెనుగొండ మండలం, ప॥గో॥జిల్లా.
పిన్ : 534320
సెల్ : 96522 06119

దస్తావేజు పోయినది

నా క్లయింటు ఏలూరు జిల్లా, పెదపాడు మండలం, కొత్తూరు గ్రామ కాపురస్తులు **చెన్నుబోయిన సుబ్బారావు గారి కుమారుడు చెన్నుబోయిన నాగబాబు** నాకిచ్చిన సంజాయిషిపై తెలియచేయునది ఏమనగా...,

నా క్లయింటు పెదపాడు మండలం, కొత్తూరు గ్రామ వాస్తవ్యులు. ది.27-07-2023వ తేదీన ఉదయం 10:00 గం॥లకు తన చ॥గ॥155-00లు స్థలములో ఉన్న ఆర్.సి.సి. డాబా ఇంటికి సంబంధించిన **దస్తావేజు 6045/2006 యొక్క ఒరిజినల్ లింక్ డాక్యుమెంట్ 1104/1993ను** ఒక బ్యాగులో పెట్టుకొని కొత్తూరు నుండి ఏలూరు బైక్ మీద వెళ్తుండగా, ఏలూరు వచ్చేసరికి బైక్ సైడ్ హుక్‌కి తగిలించిన బ్యాగ్ కనపడలేదు. వచ్చిన దారి మార్గమున వెతికినను తన బ్యాగ్ కనిపించలేదు. కావున నా క్లయింటుకి సంబంధించినటువంటి దస్తావేజు 6045/2006 యొక్క ఒరిజినల్ లింక్ డాక్యుమెంట్ 1104/1993పై ఎవరైనను ఏ విధమైనటువంటి లావాదేవీలు జరిపినను అవి చెల్లనేరవు. ఆ బ్యాగు ఎవరికైనను దొరికిన యెడల, మాకు తెలియపరిచిన మీకు తగిన బహుమతి ఇవ్వబడును. ఈ క్రింది అడ్రసుకు సంప్రదించగలరు.

తిగిరిపల్లి సుబ్బారావు
అడ్వకేట్, జిల్లా పరిషత్ ఎదురుగా,
ఎన్.ఆర్.పేట, ఏలూరు.
సెల్ నెం : 94400 20815

IN THE COURT OF THE XI ADDL. CHIEF JUDGE,CITY CIVIL COURT, AT: HYDERABAD
Arb. O.P.No. 83 OF 2022

Between:
1. Boppana Venkata Pradeep Kumar, S/o. Bapineedu Chowdary, Aged about 60 years, Business, R/o. D.No. 59A, 16-3/1, Plot No. 116, 3 rd Cross Road, RTC Colony, Patamata, Venkateswarapuram, Vijayawada, Krishna District-520010.
2. Nimmagadda Prakasha Rao, S/o. Chalapathi Rao, Aged 58 years, Business, R/o. 40-12-5/9, 2/5, Ram Mohana Residency, Patamata Lanka, Venkateswarapuram Colony, Vijayawada, Krishna District-520010.
...Petitioners

AND

1. M/s. Shriram City Union Finance Ltd., Having its Reg. Office at Chennai & Administrative Office at 3-6-478, 4 th Floor, Anand Estates, Liberty Road, Himayath Nagar, Hyderabad. Branch Office at Vijayawada, Rep. by its GPA K. Phani Kumar Venkateswara Rao, (died on 18-04-2018 per LR B. Bala Tripura Sundari)
2. B. Bala Tripura Sundari, W/o. Venkateswara Rao, Aged 50 years, Household, Presently R/o. Ground Floor, Sunrise Apartments, Chebrole Road, Opp. Allite College, Dubacherla, W.G.Dist., A.P.-520007.
3. Sri. T. Sundara Ramaiah, Arbitrator, Office at 1-1-300/B, 1 st Floor, Ashok Nagar to Himayathnagar main Road, Above Canara Bank, Ashok Nagar, Hyderabad.
...Respondents

To,
R-2: B. Bala Tripura Sundari, W/o. Venkateswara Rao, Aged 50 years, Household, Presently R/o. Ground Floor, Sunrise Apartments, Chebrole Road, Opp. Allite College, Dubacherla, W.G.Dist., A.P.-520007.

NOTICE

The above named Petitioners filed the above Arbitration O.P.No. 83 of 2022 for seeking for setting aside the Award dated 16-12-2021 Passed in ARC No. 217 of 2021 passed by the 3 rd Respondent herein. The Hon'ble Court ordered Notice to you by publication. Please take notice that the above case is posted to 13-09-2023 and you have to appear before the Hon'ble Court by 10.30 am on that day either in person or through your counsel else the same will be decided in your absence.

(BY ORDER OF THE COURT)
P. VIJAYA LAKSHMI, Advocate,
1-58/KN/249, Krushi Nagar, Miyapur, Hyderabad-500049.